ప్రజాశక్తి
శుక్రవారం 22 ఆగస్టు 2025
8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

ఎత్తిపోతలకు గ్రహణం

- నిరుపయోగంగా జయంతి, దొడ్డదేవరపాడు పథకాలు
- ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోని వైనం
- సాగు నీరందక రైతుల అవస్థలు

ప్రజాశక్తి-వీరులపాడు: వీరులపాడు మండలం జయంతి ఎత్తిపోతల పథకం ద్వారా పంట పొలాలకు నీరు అందకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఈ ఏడాది కూడా రైతులు నష్టపోవాల్సి పరిస్థితి వస్తుందని ఆరదోళన చెందుతున్నారు. జయంతి గ్రామానికి సమీపంలో వైరా కట్టలేరు 15 సంవత్సరాల క్రితం పది కోట్ల రూపాయల అంచనాతో 1800 ఎకరాలు సాగుకు నీటిని అందించాలని ఉద్దేశంతో జయంతి ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కొద్ది సంవత్సరాలు పంట పొలాలకు సక్రమంగానే సాగునీరు అందించే పరిస్థితి ఏర్పడింది. రాజకీయాల కారణంగా రానురాను జయంతి ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు నోచుకోకపోవడం లేదు. సాగునీరు అందించే పరిస్థితి లేకపోవడంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఏ నాయకుడి దగ్గరికి వెళ్లినా మరమ్మతు కావాల్సిన ఏర్పాట్లు చేయకపోగా రాజకీయ కారణాలు చెప్పి ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు. వైరా, కట్టలేరు నిండుగా ప్రవహిస్తున్నా ఆ నీటిని వినియోగించుకోవడానికి ప్రాజెక్టు మరమ్మతు కారణంగా రైతులు వినియోగించుకోలేకపోతున్నారు. ప్రస్తుతం వర్షాల వల్ల నీటి తడులు అందిన పరిస్థితిలో ఎత్తిపోతల పథకం నీరే రైతులకు ఆధారంగా ఉంది.

వేసవిలో చేయాల్సిన పనులు ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. వైరా- కట్టలేరు నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ప్రాజెక్టు ద్వారా జయంతి ఎత్తుపోత పథకాన్ని ఏర్పాటు చేసింది. ఎత్తిపోత పథకాలకు కూటమి ప్రభుత్వం రాగానే పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తామని, ఎత్తిపోతల మేనేజ్మెంట్ కమిటీని ఏర్పాటు చేసి దాని ద్వారా మరమ్మతులు ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు రైతు కమిటీ చైర్మన్ అప్పచెప్పుతున్నట్టు ప్రభుత్వం చెప్పింది. అయితే నిధులు మంజూరు చేయకపోతే మేనేజ్మెంట్ కమిటీలు ఎలా అభివృద్ధి చేస్తాయని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. జయంతి ఎత్తిపోతల పథకం ద్వారా 1800 ఎకరాలకు సాగు నీరందుతుంది. ఇక్కడ పంపింగ్ హౌస్ 35 హెచ్పి (మిగతా 2లో)

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

నేటి నుంచి యుపిఎస్‌సి మెయిన్స్ పరీక్ష

- బిషప్ అజరయ్య కళాశాలలో ఏర్పాట్లు పూర్తి
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్‌లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ఈ నెల 22, 23, 24, 30, 31 తేదీల్లో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. 22వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 ఎస్సే పరీక్ష, 23వ తేదీ శనివారం ఉదయం పేపర్-2లో జనరల్ స్టడీస్-1, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు పేపర్-3లో జనరల్ స్టడీస్-2, 24వ తేదీ ఆదివారం ఉదయం పేపర్-4లో జనరల్ స్టడీస్-3, మధ్యాహ్నం పేపర్-4 లో జనరల్ స్టడీస్-4, 30వ తేదీ పేపర్-ఎలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం పేపర్-బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం పేపర్-6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, యుపిఎస్సి డిప్యూటీ సెక్రటరీ, ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అగర్వాల్, డిఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, బిషప్ అజరయ్య బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య పాల్గొన్నారు.

కృష్ణమ్మ పరవళ్లు

- బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 5,08,849 క్యూసెక్కులు
- కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానది పరవళ్లు తొక్కుతుంది. వర్షాలకు తోడు ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహంతో కృష్ణమ్మ జలకళ

సంతరించుకుంది. గురువారం రాత్రి ప్రకాశం బ్యారేజీ వద్ద 13.7 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా బ్యారేజీ 69 గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తి 4,93,822 క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కష్ణా తూర్పు, పశ్చిమ డెల్టాల పరిధిలోని కాలువలకు 15,027 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 5,08,849 క్యూసెక్కులు ఉందని, మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. కృష్ణా నదికి వరద ఉధృతి కొనసాగుతున్న క్రమంలో నదీ పరివాహక ప్రాంతాలతో పాటు లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోపక్క బుడమేరు, మున్నేరుకు ప్రస్తుతం ఇన్‌ఫ్లో ఆగిపోయిందని వెల్లడించారు.

హక్కుల సాధనకు పోరాటాలు

- అంగన్‌వాడీలకు రూ.26 వేలివ్వాలి
- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ
- ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గజలక్ష్మి, సుప్రజ ఎన్నిక

మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి-నందిగామ: అంగన్‌వాడీ కార్యకర్తలు తమ హక్కుల సాధన కోసం పోరాడాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. నందిగామ బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ ఎన్టీఆర్ జిల్లా పదో మహాసభ సందర్భంగా ప్రతినిధుల సభ గురువారం జరిగింది. తొలుత అంగన్వాడీ కార్యకర్తలు నందిగామ పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేయాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌లు రద్దు చేయాలని, గ్రాట్యూటీ చట్టానికి అనుగుణంగా గ్రాట్యూటీ జీఓలో మార్పు చేయాలని, అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని మహాసభలో తీర్మానించారు. మహాసభలో సుబ్బరావమ్మ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు పెంచడంలో ప్రభుత్వం ముందుకు రావడంలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో 40 రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మె చేశారని, అప్పుడు అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం పెంచుతామని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అంగనవాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు (మిగతా 2లో)

నూతన కమిటీ ఎన్నిక

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది. జిల్లా అధ్యక్షురాలుగా టి.గజలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎన్‌సిహెచ్ సుప్రజ, కోశాధికారిగా ఎస్.జానీరత్నకుమారి, టి.శారదా కుమారి, ఉపాధ్యక్షురాలిగా కె.సరళ, ఎం.మధుకుమారి, పి.పద్మ, సహాయ కార్యదర్శులుగా ఎ.ఉమాదేవి, ఎల్లా రాణి, ఆర్ఆర్‌వి పుష్ప కుమారి, వెంకటరావమ్మ, ఎస్‌కె అల్లాబి, నాగమణి, జ్యోతి, ఎస్‌కె ఫాతిమా, షేక్ హసీన తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గృహ నిర్మాణాలు వేగవంతం : కలెక్టర్

... వార్త 2లో

క్రీడాకారులకు దంత సంరక్షణ కీలకం

... వార్త 8లో

గృహ నిర్మాణాలు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో గహ నిర్మాణాలను వేగవంతంచేసి లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం హాలులో జిల్లాలో గహ నిర్మాణాల పురోగతి, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, దివ్యాంగ పింఛనుదారుల అప్పీళ్లు, విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్, కౌశలం సర్వే, స్వామిత్వా సర్వేపై నియోజకవర్గాలు, మండలాల ప్రత్యేక అధికారులు, క్షేత్రాధికారులతో సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా సమీక్షించారు. గృహ నిర్మాణంలో జిల్లా చాలా వెనుకబడి ఉందని అసంతప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో 10,007 గహాలు నిర్మించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటివరకు 3,966 గహాలు పూర్తిచేసి 40 శృతం సాధించారని, మిగిలిన 6,041 గహాలను సత్వరమే పూర్తి చేసేందుకు కషి చేయాలన్నారు. గహ నిర్మాణాల పురోగతిపై అధికారులు సరైన శ్రద్ధ చూపడం లేదని ఇకనైనా అందరూ కలిసికట్టుగా సమన్వయంతో కషిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గహ నిర్మాణ అధికారి ఎస్ వెంకట్రావు,డ్వామా, డిఆర్డిఏ, మెప్మా,ఐసిడిఎస్ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, ఎంఎన్ రాణి, డిపిఓజె అరుణ, జడ్పీసీఈఓ కే. కన్నమ్మ నాయుడు, డిప్యూటీ సీఈవో ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఎత్తిపోతలకు గ్రహణం

సామర్థ్యం గల మూడు మోటర్లు పనిచేస్తున్నాయి. ఎత్తిపోతల పథకం ద్వారా జయంతి గ్రామంలో రాళ్లచెరువు ఊరు చెరువుకు నీటిని నింపి పంటలకు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత సంవత్సరం మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాన్ని ఇప్పటివరకు బాగు చేయలేదు. గతేడాది నష్టపోయినట్టే ఈ ఏడాది కూడా నష్టపోయే పరిస్థితి వస్తుందని రైతులు వాపోతున్నారు మరమ్మతుల కారణంగానే ఎత్తిపోతల పథకం పనిచేయట్లేదని తక్షణమే నిర్మాణాలు చేపట్టి రైతులకు సాగు నీరందించాలని రైతులు కోరుతున్నారు.

దొడ్డ దేవరపాడు గ్రామ రైతులు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ద్వారా వైరా కట్టలేరు ఎత్తిపోతల పథకాన్ని దేవినేని వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రారంభించిన కొద్ది సంవత్సరాలు బాగానే నీరందించారు. ఈ ఎత్తిపోతుల పథకం ద్వారా 450 ఎకరాలకు సాగు నీరందించే అవకాశం ఉన్నప్పటికీ గత పది సంవత్సరాల నుండి మరమ్మతులు గురై రైతులకు నీరు అందించే పరిస్థితి లేదు. రైతులు నీటిపారుదల శాఖ అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ప్రభుత్వాలు వైపు నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో మరమ్మతులకు నోచుకోలేదని రైతులు ఆపోతున్నారు. ఈ గ్రామంలో రైతులందరూ వరి సాగు చేసుకోవడం వారి కావాల్సిన నీరు ఆయిల్ ఇంజన్ ద్వారా ఏర్పాటు చేసుకోవడం వల్ల ఖర్చులు భారీగా పెరుగుతున్నాయని దానివల్ల బాగా నష్టపోతున్నామని వెంటనే దొడ్డ దేవరపాడు ఎత్తిపోతలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఇదే గ్రామంలో నాబార్డు ద్వారా ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం మరమత్తులకు నోచుకోవడం వల్ల సాగునీరందే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిలో తక్షణమే మరమ్మతులకు నోచుకోక మూలనబడ్డ జయంతి, దొడ్డ దేవరపాడు గ్రామాల్లోని ఎత్తిపోతల పథకాలను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చి సాగు నీరందించే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.

హక్కుల సాధనకు పోరాటాలు

సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కూటమికి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినప్పటికీ ఇంతవరకు ఒక సమస్య కూడా పరిష్కరించలేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డివి కృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ.కమల, సిహెచ్ సుధాకర్, ఎం మహేష్, బి.రాము, కె.గోపాల్, గోపినాయక్, వి.రవిశేఖర్, కె.వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్లలో గుడ్డ సంచుల కౌంటర్లు : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ: ప్లాస్టిక్ రహిత నగరంగా విజయవాడను ఉంచేందుకు ప్రతి రైతుబజార్లో గుడ్డ సంచుల కౌంటర్లను ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం తన పర్యటనలో భాగంగా ఏపీఐఐసీ కాలనీ రైతు బజార్, మహానాడు రోడ్డు, లోయోలా కాలేజ్ రోడ్డు, డెంటల్ కాలేజ్ రోడ్డు ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నగరంగా విజయవాడను ఉంచాలనే లక్ష్యంతో ప్రతి రైతు బజార్లో స్వయం సహాయక బృందాలు తయారు చేసిన గుడ్డ సంచులను అమ్మే కౌంటర్లను ఏర్పాటు చేయాలని, అలా చేయటం వల్ల ఒకవైపు ప్లాస్టిక్ రహిత పర్యావరణహితమైన వస్తువులను అమ్మటమే కాకుండా స్వయం సహాయక బందాలను ఆర్థికంగా బలోపేతం చేసినట్టు ఉంటుందని కమిషనర్ అన్నారు. లయోలా కాలేజ్ రోడ్డులో పేరుకుపోయిన వ్యర్థాలను గమనించి వ్యర్థాలను ఎప్పటికప్పుడు ఎందుకు తొలగించలేదని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యర్థాలు తరలించేందుకు వాహనాలన్ని అందుబాటులో ఉంచాలని, రిపేర్ లో ఉన్న వాహనాలను మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలని, ప్రతిరోజు వ్యర్థాలను కచ్చితంగా తీయాలని, ప్రధాన రహదారుల్లో కంపాక్టర్ బిన్స్ లను పూర్తిస్థాయిలో

అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు ఇంటి వద్దనే వ్యర్థాల సేకరణ జరగాలని, సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కి తరలించాలని, నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వ్యర్థాల నిర్వహణ జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ యూసిడి పి వెంకటనారాయణ, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, సిడిఓ ఉమామహేశ్వరి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : పోరంకి సెంటర్‌లో ప్రెస్‌క్లబ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ హాజరై నియోజకవర్గ విలేఖర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్య పట్ల స్పందిస్తూ, ఎల్లప్పుడూ ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధుల్లాగా నిలబడే జర్నలిస్టులు నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. నూతన కమిటీలో భాగమైన అధ్యక్షుడు కనకవల్లి దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులు లంకా తారక సత్య వర ప్రసాద్, కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

25లోగా వివరాలు అందజేస్తాం : బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న వివిధ పథకాలు కార్యక్రమాలకు సంబంధించి వాటి పనితీరు లక్ష్యాలు సాధించిన ఫలితాల వివరాలను ఈనెల 25వ తేదీలోగా అందజేస్తామని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి చిన్న నీటిచెరువులు, స్వమిత్వ సర్వే, ఈనెల 23వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర నిర్వహణ, అవార్డులు, న్యాయ అధికారుల పోస్టుల భర్తీ, విద్యుత్తు, ఇసుక విధానంపై ప్రజాభిప్రాయం తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బదులిస్తూ జిల్లా లో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు సూచికలు, లక్ష్యాలు, సాధించిన ఫలితాల ఖచ్చితమైన డేటా వివరాల నివేదికను అందజేస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ కు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, మెప్మా ఐసిడిఎస్ పిడీలు సాయిబాబు, ఎం ఎన్ రాణి , జెడ్పిసిఈఓ కే. కన్నమనాయుడు, డిపిఓ జే అరుణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీ సంపటాలమ్మను దర్శించుకున్న జడ్జిలు

ప్రజాశక్తి-చల్లపల్లి: హైకోర్టు మాజీ న్యాయమూర్తి కపాసాగర్ గుంటూరు ఫస్ట్ అడిషనల్ జడ్జి దంపతులు, కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గురువారం చల్లపల్లి గ్రామ దేవత శ్రీ సంపటాల అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి చల్లపల్లి కోటేశ్వరరావుతో మాట్లాడి విశేషాలు తెలుసుకున్నారు. ఘంటసాల ఎస్ఐ ప్రతాపరెడ్డి, చల్లపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.

పుట్లమ్మ సత్రం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పామర్రు: బొమ్మరెడ్డి పుల్లయ్య,పెద్ద వెంకటరెడ్డి (పుట్లమ్మ) సత్రం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం సత్రం కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులను అభినందించారు.సత్రం చైర్మన్గా ఆరుమళ్ళ గంగాభవాని పాలక మండలి సభ్యులుగా పరసా రాంబాబు, చిన్నం సుబ్రహ్మణ్యేశ్వరమ్మ, రొంపిచెర్ల కాశీ విశాలాక్షి, సిహెచ్ సుధాకర్, పామర్తి శివమల్లేశ్వరి, కోనపల్లి అంజిబాబు, పెందుర్తి నాగ శిరోమణి, వడ్లాది పావని ఎంపికయ్యారు. కష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గొట్టిపాటి లక్ష్మీ దాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బుడమేరులో అడ్డంకులు తొలగింపు

విజయవాడ రూరల్: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం రామవరప్పాడు పంచాయతీ పరిధిలోని శ్రీరామ్ కాలనీ వద్ద బుడమేరులోని అడ్డుగా ఉన్న పైపును ఇంజినీరింగ్ అధికారులు తొలగించారు. నగరంలో బుడమేరు నీరు అంతరాయం లేకుండా ప్రవహించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుడమేరు చిట్టచివరి వరకు ఎటువంటి అంతరాయం లేకుండా అడ్డంకులను తొలగించాలని ఆదేశించగా రామరప్పాడు పంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ కాలనీ వద్ద ఉన్న పైపును తొలగించి బుడమేరు నీటి ప్రవాహంలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు.

CHANGE OF NAME

MADEM GANGAMMA (new name) previous called **MADEM. RANGAMMA** (old Name) W/o Madem Krishna, D.No. 5-118, chandragudem (Post), Mylavaram (Md), NTR Dist. Pin - 521230. I have changed my name as **MADEM GANGAMMA** (New name), W/o **Madem Krishna.** Here after my name known as **MADEM GANGAMMA** (New name)

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, గుడివాడ

O.S. No. 202/2023

బిట్వీన్:

నారగాని దుర్గా అజయ్‌బాబు S/o దుర్గా నాగేశ్వరరావు, హిందు, వయస్సు 62 సం॥లు, వ్యాపారం, R/o గుడివాడ, గుడివాడ JCJC ..... వాది

And

అల్లాడ శ్యామ్ ప్రసాద్ S/o సుబ్బారావు, హిందు, వయస్సు 50 సం॥లు, వ్యాపారం, R/o, D.No. 7/288, సర్వావారి వీది, గొడుగుపేట, మచిలీపట్నం, మచిలీపట్నం JCJC ... ప్రతివాది

పై నెంబరు దావా పరిహార నిమిత్తం వాది పై నెంబరు దావా దాఖలు చేసినందున సదరు విషయమై ప్రతివాదికి దావాసమనుల నిమిత్తం ది. 25-8-2025 వ తేదీకి వాయిదా వేయబడినది. సదరు విషయమై ప్రతివాదికి ఏమైనా అభ్యంతరములు వున్న యెడల వాయిదా తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 25-8-2025

గుడివాడ — **రావూరి రవికుమార్,**

ది.21-8-2025 — **వాది తరపు న్యాయవాది,**

గుడివాడ. సెల్ : 9985117543

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

O. S. No. 32 /2018

Between:

మురాల వెంకటేశ్వరరావు వగైరా ... వాదులు

మరియు

మురాల సోములు వగైరా ...ప్రతివాదులు

To,

4వ ప్రతివాది : మురాల శిరీష, W/o. (లేటు) వెంకన్న, R/o. డోర్ నెంబర్.2-88, చినకమనపూడి, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా. (ప్రస్తుతం ఏలూరుజిల్లా)

పై నెంబరు దావా లో 4వ ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది.29.08.2025 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30ని. లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)

వాయిదా తేది : 29.08.2025

సోడిశెట్టి బాలాజీరావు

వాదుల తరపున న్యాయవాది

మచిలీపట్నం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ

యఫ్.ఏ.నెం. 563 ఆఫ్ 2024

బిట్వీన్

పి.వి. వెంకటరమణ ...అప్పిలెంట్

అండ్

హర్ష ఆటో ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు మరొకరు ...రెస్పాండెంట్స్

టు

నోటీసు

రెస్పాండెంటు నెం.2:

M/s. **రాధ మాధవ్ టొయోటా ఆటోమొబైల్స్,** రిప్రజెంటెడ్ బై ఇట్స్ ఆథరైజ్డ్ సిగ్నెటరీ, డోర్ నెం. 4-151, ఏ.పి. సీడ్స్ కార్పోరేషన్ ప్రక్కన, ప్రసాదంపాడు, విజయవాడ-521108.

(రాష్ట్ర కమీషన్ ఇచ్చిన IA/1039/2024 ఉత్తర్వు ప్రకారం ఈ నోటీసు మీకు జారీచేయబడినది)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై తెలిపిన అప్పిలెంట్ అయిన పి.వి. వెంకటరమణ గారు, మహారాజశ్రీ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ డిస్ప్యూట్స్ రెడ్రస్సల్ కమీషన్, అనంతపురంలో C.C.25/2020 ఇచ్చిన ఉత్తర్వులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడలో పైనెంబరు పిటీషన్‌లోని F.A. 563/2024 పై అప్పిలెంట్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీయొక్క హాజరు కొరకు **తేది. 08-09-2025**కి వాయిదా అయివున్నది. కావున పై తెలిపిన **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, అశోక్‌నగర్, విజయవాడ** నందు **తేది. 08-09-2025 ఉ॥గం॥10.30 ని॥**లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరుపున న్యాయవాది గారి ద్వారాగాని హాజరై మీయొక్క అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపర్చవలెను. లేని యెడల పైపిటీషన్ మీపరోక్షమందు తీర్మాణించెదరని తెలియజేయడమైనది.

MANNE HARI BABU, Advocate
27-6-84, 2nd Floor, Sri Krishna Estate, Prakasam Road, Governorpet, Vijayawada. Andhra Pradesh. **Cell: 94404 82681**

వేలం ప్రకటన

In the court of the Hon'ble III Addl. Civil Judge (Junior Division) at Vijayawada

E.P. No. 10/2019 in O.S. No. 413/2017

Between :

Arikotla Seeta Ramaiah .... Decree Holder

And

Dara Deva Mani

Dara Ravi Teja Varma .... JDR's

పై నెంబరులో D.Hr.కు రావలసిన డిక్రీ బాకీ క్రింద J.Dr. తాలూకు యిస్థిహారు దాఖల అనగా షెడ్యూలు దాఖల ఆస్తిని పై కోర్టువారి ఎదుట ది. 26-8-2025 ఉదయం 10-30 లగాయతు సాయంత్రం 5-00 గం.ల మధ్య పై కోర్టువారి ఎదుట కోర్టువారి సమక్షంలో వేలం జరుపబడును. యిందుమూలంగా యావన్మందికి తెలియజేయటమైనది.

షెడ్యూలు

NTR District, Vijayawada Dist. Registrar, Vijayawada Municipal Corporation, Area, Vijayawada Town, Bavajipet, RCM Church Road, 5th Cross Road, Municipal Ward No.19, Revenue Ward No.8, NTS No. 715, R.S. No. 112, Assessment No. 160000D/11, Door No. 24-12-3 in an extent of 34.67 Sq.yards. (Amended asper order in E.A. 46/2022 dated 28-12-2023 consisting Asbestas Sheets shed there in being bounded by :

East : Municipal Road

South : Property of Dara Prasada Rao (Amended asper order in E.A. No. 46/2022 dt. 28-12-2023)

West : Property of Dulapalli Lakshmana Rao

North : Property of Dara Seethamma (Amended asper order in E.A. No. 46/2022 dt. 28-12-2023)

(By order of the Court)

వేలం తేది :

Further Hearing Date : 26-8-2025

Property Ameen Value : 20,00,000/-

Property DHR Value : 8,00,000/-

చిత్తగించవలెను

Ram Prasad Sistla

Advocate for DHr.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-పామర్రు : గత రెండు నెలలుగా తమకు రావలసిన జీతాలను తక్షణమే చెల్లించాలని కోరుతూ పామర్రు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ40 మంది కార్మికులుగా పనిచేస్తున్నామని తమ గహాలలో పిల్లలు, వద్దులు ఉన్నారని వారిని పోషించుకోవడానికి అవసరమైన మందులు కొనుక్కోవడానికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాము అతి తక్కువ జీతాలతో ఉద్యోగం చేస్తున్నామని వచ్చిన జీతం గహ నిర్వహణకే సరిపోవడం లేదని ఇటువంటి పరిస్థితులలో సమయానికి జీతాలు చెల్లించక తామంతా అప్పుల పాలు కావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు విషయం తెలుసుకున్న సిఐటియు నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్ కార్యాలయం వద్దకు వచ్చి విషయంపై పంచాయతీ కార్యదర్శితో ఫోన్లో సంప్రదించగా ఆయన జీతాలు చెల్లించేందుకు ఒకరోజు గడువు కోరారు. దీంతో జీతాలు చెల్లించేకే తాము విధుల్లో పాల్గొంటామని కార్మికులు తెలిపారు.

ఆర్‌డివోకి వినతి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

మెస్ ఛార్జీలు పెంచాలని ఎస్‌ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు గుడివాడ ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం మట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మెస్ చార్జీలు పెంచాలని, గత ప్రభుత్వం బకాయిపడ్డ 6,400 కోట్ల రూపాయలను విద్యార్థులకు అందించాలని, పిజి విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ కల్పించాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న అద్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు కేటాయించాలన్నారు. అనంతరం ఆర్డిఓ బాలసుబ్రమణ్యంకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నాగేంద్ర, మండల కమిటీ సభ్యులు రుధీర్, కార్తీక్, బాబి, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన డిఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కష్ణా జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నూతన డిఎస్పీగా కె.ధర్మేంద్ర గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావుని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.నూతనంగా బాధ్య తలు స్వీకరించిన ఆయనకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి మహిళల, చిన్నారులు, విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యతని వ్వాలని, చట్ట పరిధిలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఐద్వా

ప్రజాశక్తి-చల్లపల్లి : ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్, ప్రభుత్వ పాఠశాలల పారిశుధ్య కార్మికుల సంఘాల జనరల్ బాడీ సమావేశం మద్దాల నాగరాణి, పి హేమలత అధ్యక్షతన చల్లపల్లిలోని గుంటూరు బాపనయ్య భవనంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో శ్రామిక మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి పి ధనశ్రీ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన తర్వాత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడమే కాక బడి మానేసే పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గిందని ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయని అన్నారు. దేశంలో 25 లక్షల మంది, రాష్ట్రంలో 85 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కేంద్రం గత 11 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనాన్ని పెంచకపోవడం చాలా బాధాకరం అన్నారు. వారికి ఇవ్వవలసిన మెనూ ఛార్జీలు వేతనాలు నెల నెల చెల్లించకపోవడం వలన అప్పులు చేసి పిల్లలకు భోజనం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి

ఇబ్బందిని గ్రహించి వేతనాలు, మెనూ ఛార్జీలను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేకాకుండా 45వ కార్మిక సదస్సు నిర్ణయం ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మెనూ ఛార్జి ఒక్కొక్క విద్యార్థికి కనీసం 20 రూపాయలు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని వీరికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నాలా చట్టం రద్దు పట్ల నారెడ్కో హర్షం

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : నాలా చట్టాన్ని రద్దు చేస్తూ గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించడాన్ని నారెడ్కో ఎపి రాష్ట్ర కమిటీ స్వాగతించింది. గురువారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ ఐటిఐ సమీపంలోని ఎల్ఐసి కాలనీలో గల నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) రాష్ట్ర కార్యాలయంలో సంఘ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. అధ్యక్షులు గద్దె చక్రధర్, ప్రధాన కార్యదర్శి మామిడి సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలా చట్టాన్ని రద్దు చేసి, మున్సిపల్, ఇండస్ట్రియల్ అనుమతుల్లో ఎక్స్‌టర్నల్ డెవలప్మెంట్ ఛార్జెస్ (ఇడిసి) అమలుకు తీర్మానించిందని పేర్కొన్నారు. 2009 నుండి 2014 మధ్యకాలంలో మున్సిపాలిటీలు, పంచాయతీల్లో నాలా ఛార్జీలు 9 నుండి10 శాతం వరకు వేర్వేరుగా ఉండేవని, ఆ తర్వాత 2014-2019లో చంద్రబాబు హయంలో ప్రభుత్వం ఈ ఛార్జీలను మున్సిపాలిటీల్లో 2 శాతంగా, పంచాయతీల్లో 3 శాతంగా నిర్ణయించారని పేర్కొన్నారు. అయితే అనంతరం మారిన ప్రభుత్వం మళ్లీ వీటిని 5 శాతానికి పెంచిందని పేర్కొన్నారు. ఈక్రమంలో నారెడ్కో చాలాకాలంగా నాలా ఛార్జీలను తగ్గించడం, బిల్డింగ్, లేఅవుట్ అనుమతులను సింగిల్-విండో సిస్టమ్ ద్వారా సులభతరం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తూ వచ్చిందని తెలిపారు. తమ కషి ఫలితంగానే తాజాగా నాలా చట్టాన్ని రద్దు చేసి, ఎక్సట ర్నల్ డెవలప్మెంట్ చార్జెస్ విధించడం ద్వారా ప్రభు త్వం మంచి నిర్ణయం తీసుకుందని వివరించారు. ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్, పరిశ్రమ రంగాలకు కొత్త ఊపు నిస్తుం దని, అలాగే వ్యాపార సౌలభ్యం పెరిగి రాష్ట్రంలో హోమ్ బయర్లు, ఇన్వెస్టర్లకు మేలు కలుగ నుందని తెఇపారు. స్వర్ణాంధ్ర 2047 అభివద్ధికి దోహద పడు తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా సిఎం చంద్రబాబు తోపాటు మంత్రులు పొంగూరు నారా యణ, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సంబంధిత శాఖల అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షులు పరుచూరి కిరణ్ కుమార్, కోశాధికారి చావా రమేష్, సహాయ కార్యదర్శి మండవ సందీప్ పాల్గొన్నారు.

5లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి : ఎఇ

ప్రజాశక్తి-పామర్రు : ప్రభుత్వ గృహ నిర్మాణ పథకంలో గహాలు కట్టుకుంటున్న లబ్ధిదారులు అసంపూర్ణంగా ఉన్న ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పామర్రు హౌసింగ్ ఏఈ పి. పవన్ కళ్యాణ్ అన్నారు.ప్రభుత్వం నుండి నిధులు పొంది బేస్మెంటు, స్లాబ్ లెవెల్ లలో ఆగి ఉన్న గృహాలను సెప్టెంబర్ 5లోపు పూర్తి చేసుకున్న వారికి మాత్రమే పూర్తిస్థాయి నిధులను అందిస్తామన్నారు. స్కీం 1.0రద్దు కానున్న నేపథ్యంలో గడువు తరువాత అసంపూర్ణంగా ఉన్న గృహాలను లబ్ధిదారులే తమ సొంత నిధులతో నిర్మించు కోవాల్సి వస్తుందని ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయం అందదని అన్నారు. మండల పరిధిలో వివిధ గ్రామాలలో 162 గహాలు అసంపూర్ణ నిర్మాణంలో ఉన్నాయని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

డిగ్రీలో ప్రవేశానికి 26 వరకు గడువు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఈనెల 26 చివరి తేదీగా ఏజీఅండ్ ఎస్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్ తెలిపారు. డిగ్రీ ప్రవేశాల కు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమై ందని, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆదేశాను సారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈనెల 26న ముగియనున్నట్టు పేర్కొన్నారు. కళాశాలలో రిజిస్ట్రేషన్ కొరకు వచ్చే విద్యార్థులు పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల జాబితా, ఆధార్, కుల ధృవీకరణ పత్రం, ఓటీపీ కొరకు మొబైల్ ఫోన్, రిజిస్ట్రేషన్ ఫీజుగా ఓసీలకు రూ. 400, బీసీలు రూ.300, ఎస్సీ, ఎస్టీ వర్గాలు రూ.200 వెంట తీసు కురావాలన్నారు. వివరాలకు ఎన్. వసంతరావు, 9849244585, అనిల్‌కుమార్ 9701463015 సెల్ నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు ఎంఎల్ఎ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి

కంకిపాడులో వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీలు

పత్రాన్ని అంగన్‌వాడీలు గురువారం అందజేశారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, గ్రాడ్యువిటీ జీవోలో మార్పు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సెక్టార్ లీడర్స్ విజయలక్ష్మి, సిఐటియు పెనమలూరు మండల కన్వీనర్ లక్ష్మీ ప్రసన్న, అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : అంగన్వాడీల సమస్యలపై శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోపి లక్ష్మి, ప్రాజెక్టు కార్యదర్శి కష్ణవేణి, సెక్టార్ లీడర్లు శ్రీదేవి, రాణి, విజయలక్ష్మి వరలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపు దారుణం : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామాల్లో వికలాంగుల పింఛన్లు తొలగించటం దారుణమని సిపిఎం మండల సెక్రటరీ మల్లంపల్లి ఆంజనేయులు చెప్పారు. గురువారం గన్నవరం మండలం అల్లాపురం గ్రామంలో జరిగిన గ్రామ స్థాయి విస్తత సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా వికలాంగులకు పింఛన్ ఆరు వేల రూపాయల చేశామని చెప్పి, ఆచరణలో కుంటి సాకులు చూపించి ఎంతో మంది వికలాంగుల కు పింఛన్లు లేకుండా చేస్తున్నారని చెప్పారు. తెంపల్లి గ్రామంలో ఓ వికలాంగుడికి పింఛన్ తొలగించడం అందుకు నిదర్శనం అన్నారు. గ్రామాల్లో చాలామంది వికలాంగులకు పింఛన్లు రాకుండా చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు కాసిం పేరా, ఆరేపల్లి బాబురావు, అవుటపల్లి సాంబయ్య పాల్గొన్నారు.

చోరీ కేసులో దొంగలు అరెస్టు

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు పట్టణంలోని అపరాల దుకాణంలో దోపిడీకి పాల్పడ్డ దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం సీఐ. సుభాకర్ తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 4వ తేదీన పామర్రు- చల్లపల్లి ప్రధాన రహదారి పక్కన పామర్రుకు చెందిన ఊటుకూరి వీరు వెంకట సత్య నారాయణ మినుముల దుకాణంలో రెండు లక్షల విలువచేసే 20 క్వింటాళ్ల మినుములు చోరీకి గురయ్యాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పామర్రుకు చెందిన నంబూరి శివరామకష్ణ, శాఖమూరి మనోజ్ కుమార్, యలమవర్తి గోపికష్ణ, అనే ముగ్గురు వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించి అరెస్టు చేశారు. ఎస్సైవి. రాజేంద్రప్రసాద్, ట్రైనింగ్ ఎస్సై సత్యకళ, సిబ్బంది పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి : ఎస్ఐ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈనెల 27వ తేదీన వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేయు గణేష్ నవరాత్రి ఉత్సవాలను చట్టపరమైన నిబంధనలకు లోబడి నిర్వహించాలని గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి.వి సత్యనారాయణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహించు వారు ముందుగా కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విగ్రహాల ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు గాని, ట్రాఫిక్ గాని ఎలాంటి ఆటంకాలు కలుగకుండా కమిటీ వాళ్ల బాధ్యత వహించాలని తెలిపారు. మైకులు, సౌండ్ బాక్సులు పెట్టుకునే వారు ముందుగా పోలీస్ స్టేషన్ ద్వారా డిఎస్పి వద్దనుండి అనుమతి తీసుకోవాలని కోరారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : మండలంలోని గణేష్ విగ్రహాలకు అనుమతులు తీసుకోవాలని పమిడిముక్కల ఎస్ఐ బి. శీను అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పందిళ్లలో లౌడ్ స్పీకర్లకు అనుమతులు లేవన్నారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందన్నారు.

సత్య హరిశ్చంద్ర నాటకం ప్రదర్శన

నాటక ప్రదర్శనలో ఓ భాగం

విజయవాడ : విజయసాయి కళానాట్య మండలి ఆధ్వ ర్యంలో చింతా వెంకట దుర్గాప్రసాద్ సమర్పణలో గురువారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానంద కళావేదికపై పౌరాణిక నాటక రాజం "సత్య హరిశ్చంద్ర" ప్రదర్శితమైంది. హరిశ్చంద్ర పాత్రలో బొర్రా వెంకట నారాయణ (నరేన్), గొడ్డళ్ల వెంకటేశ్వరరావు, మర్రి సుధాకర్, ఎం.ఎస్.నాయుడు, నక్షత్రక పాత్రలో గెద్ద వెంకటేశ్వరరావు, బాలకష్ణ, చంద్రమతి పాత్రలో అడపా ప్రభావతి, విశ్వామిత్ర పాత్రలో వి.రాంబాబు, లోహితాసుడుగా చి., చింతా ప్రణవ సాయి... మిగిలిన పాత్రల్లో ఆయా నటులు రాణించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జొన్నలగడ్డ జగన్మోహనరావు, గుమ్మడి జీవన్ కుమార్, మోడి ఆంజనేయులు, పౌరాణిక రంగస్థల కళాకారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి అగురు త్రినాథ్ నాయుడు, కే పరబ్రహ్మాచారి, మోట్రు ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుర్తింపుకార్డులు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు అమలు చేస్తుందని వాటిపై అవగాహన కలిగి మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ పేర్కొన్నారు. లేడీ యాంప్తుల్ ప్రభుత్వ బాలికల కళాశాలలో మచిలీపట్నం కమ్యూనికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున 50 వేల రూపాయలు ఖరీదు చేసే స్టూడెంట్స్ గుర్తింపు కార్డులను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లు జ్ఞాన సాయి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన సాయి మాట్లాడుతూ కళాశాల మేనేజ్మెంట్ కమిటీ కార్యదర్శిగా కొల్లు శ్రీనివాసరావు గత పది సంవత్సరాలుగా అనేక రకాలుగా విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు అందజేస్తూ గత ఐదు సంవత్సరాలుగా గుర్తింపు కార్డులు ఇస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పిఎస్జిఎన్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ అధికారి లంకిశెట్టి అనాధ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు

మానవ సామర్థ్యాన్ని మించిన మెషిన్ లెర్నింగ్

- ప్రొఫెసర్ ఫణిశ్రీనివాస్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

మానవులు చేయలేని ఎన్నో పనులు మెషిన్ లెర్నింగ్ సాంకేతికత ద్వారా సుసాధ్యమవుతాయని జేఎన్టీయూ ఆచార్యులు డాక్టర్ కె.ఫణి శ్రీనివాస్ అన్నారు. గురువారం విజయవాడలోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వెబినార్ హాలులో ఎలక్ట్రానిక్స్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో మెషిన్ లెర్నింగ్ అంశంపై ప్రొఫెసర్ కె.ఫణి శ్రీనివాస్ అతిథి ఉపన్యాసం ఇస్తూ మనుషులు చేసే పనుల కన్నా మెరుగైన ఫలితాలు ఇచ్చే మెషిన్ లెర్నింగ్ పుణ్యమా అని భవిష్యత్ రూపురేఖలు మారిపోతాయని, వైద్య, పారిశ్రామిక రంగాల్లో ఈ సాంకేతికత వినియోగం అనూహ్యంగా పెరిగిందన్నారు. గూగుల్, నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, ఇతర ఓటీటీ వేదికలకి మెషిన్ లెర్నింగ్ ఆధారమని, డ్రైవర్ రహిత కార్లకు ఈ సాంకేతికత మూలమని తెలిపారు. కృత్రిమమేధను మెషిన్ లెర్నింగ్ మలుపు తిప్పబోతోందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ రాజేష్ సి.జంపాల, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి కె.సాంబశివరావు ముఖ్య అతిథి ఆచార్య ఫణి శ్రీనివాస్‌ను సత్కరించారు. అధ్యాపకులు డి.శ్రీనివాసరెడ్డి, జి.శశాంక, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వి ఆలయంలో పూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

అమరావతి వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం రాత్రి పూర్ణాహుతితో ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం తోమాల, సహస్రనామార్చన, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, రుత్వికులకు బహుమానం, పవిత్రోత్సవాలతో ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మల్లికార్జున, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సందీప్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన విద్యనందించడమే లక్ష్యం : డిఇఒ

ప్రజాశక్తి-నందిగామ

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఎన్టీఆర్ జిల్లా డిఇఒ యువి.సుబ్బారావు పేర్కొన్నారు. పట్టణం పలోటి గ్లోబల్ స్కూల్‌లో నందిగామ డివిజన్లో 7 మండలాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా డిఇఓ యు. వి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ శంకర్ డివైఈవో సాంబశివరావు, ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలపై రాజీలేని పోరాటం: కె శ్రీదేవి

- 14 మందితో ఐద్వా 58వ డివిజన్ నూతన కమిటీ

ప్రజాశక్తి-విజయవాడ

సింగ్‌నగర్ 58వ డివిజన్ ఐద్వా 38వ మహాసభ శివాలయం సెంటర్‌లో గురువారం జరిగింది. ఐద్వా జెండాను ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి జి.ఝాన్సీరాణి మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కాలంలో మహిళలపై నిత్యం దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా కూడా అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళలు చదువుకుని అన్ని రంగాలలో అభివద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో మహిళలు ఇంటా బయటా వేధింపులకు గురౌతున్నారని అన్నారు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలిపారు. చట్టాల అమలులో లోపాలున్నాయని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక అభివద్ధికి అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యపడుతుందని అన్నారు. అర్ధరాత్రి వరకూ మద్యం అమ్మవచ్చంటూ ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన మద్యం పాలసీ వల్ల పేద మధ్య తరగతి కుటుంబాలు అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. ఇళ్లల్లో భర్తల సంపాదన చాలక ఏదో పనికి మహిళలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.వంట పని, బయట పని, కుటుంబ బాధ్యత భారం పెరగటం తక్కువ వయసులోనే అనారోగ్యానికి గురై రక్తహీనత ఏర్పడి బలహీనులుగా తయారవుతున్నారని అన్నారు.పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అరికట్టాలని ,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలకు ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనిఅన్నారు.

14 మందితో నూతన కమిటీ

మహాసభ సందర్భంగా 14 మందితో నూతన కమిటీ ఏర్పడింది. అధ్యక్ష, కార్యదర్శులుగా యస్. విజయలక్ష్మి, ఎస్‌కె దేవికుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మాధవి.ఎండి నస్రిన్ , సహాయ కార్యదర్శులుగా ఎస్ కె ఆదామ్ బీ, కమిటీసభ్యులుగా వి. దుర్గా మల్లేశ్వరి, లావణ్య, జరీనా ఓర్సు. శివమ్మ, కె.మేరి, మున్నీ, శ్రావణి, సారిక, దుర్గా, ఈశ్వరిలను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

వైద్య సదుపాయాలు మెరుగుపరచాలి

- సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

కొత్తపేట 50వ డివిజన్లోని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిలో స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ సిబ్బంది సంఖ్య తక్కువగా ఉన్నందున ఇబ్బందులు పడుతున్నట్లు రోగులు తెలిపారు. ఫార్మసిస్ట్ ఒక్కరే ఉండటంతో మందులు తీసుకునే రోగులు గంటల తరబడి క్యూ లైన్‌లో ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ.. మందుల చీటీ నమోదు చేసుకునే విధంగా అదనపు సిబ్బందిని నియమించాలని, ఆసుపత్రిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా నియమకాలు చేపట్టాలని కోరారు. షేక్ రాజసాహెబ్ హాస్పిటల్‌ను వంద పడకల ఆసుపత్రిగా అభివద్ధి చేయడంతోపాటు అంబులెన్స్ సదుపాయం కల్పించాలన్నారు. మెరుగైన వైద్య సేవలు మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర అభివద్ధి వేదిక పశ్చిమ నగర్ నాయకులు వి నవీన్ కుమార్, కొండ ప్రాంతాల అభివద్ధి కమిటీ అధ్యక్షులు కే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారాలు కొనసాగేలా చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

పశ్చిమంలోని 35వ డివిజన్ రైల్వే హాస్పిటల్ ప్రాంత వీధి వ్యాపారస్తులు ఎన్డీఏ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. మాజీ మేయర్ తాడి శకుంతల, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్‌తో కలిసి భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వీధి వ్యాపారాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారస్తులు యర్రం శెట్టి దుర్గారావు, ఓడూరి పద్మావతి తదితరులు పాల్గొన్నారు..

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని వీరిద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ స్వామి వారి దేవస్థానంలో నిత్యాన్నదానానికి ఎన్‌టిఆర్ జిల్లా కొండపల్లి వాస్తవ్యులు, గిరిజన సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ చతుర్వేదుల ఆదినారాయణ శాస్త్రి, రాజ్యలక్ష్మీలు రూ.10 వేలు విరాళంగా అందజేశారని కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం కృషి

- సంస్థ చైర్‌పర్సన్ పార్వతమ్మ

ప్రజాశక్తి -విజయవాడ సిటీ

ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివద్ధి సంస్థ చైర్పర్సన్‌గా కమ్మరి పార్వతమ్మ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. పార్వతమ్మతో బిసి కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేయించారు. గొల్లపూడిలోని బిసి భవన్‌లోని విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివద్ధి సంస్థ కార్యాలయంలో చైర్‌పర్సన్‌గా ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభలో పార్వతమ్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణల సంక్షేమం కోసం కషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ మన్నెం సుబ్బారెడ్డి, నంద్యాల టిడిపి అధ్యక్షుడు, టిటిడి బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్, నరసింహచారి, వివిధ జిల్లాల విశ్వబ్రాహ్మణ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో ఇంటర్నేషనల్ చెస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

స్థానిక పిబి సిద్ధార్థ కాలేజీలో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ఎస్ఆర్ఆర్ ఫీడే ఇంటర్నేషనల్ రేటింగ్ చెస్ ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభమైంది. దీనికి ముఖ్యఅతిథిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు హాజరై టోర్నమెంట్‌ని ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా ఎస్ఎల్‌వి బిల్డర్స్ అండ్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీనివాస రాజు, పివి సిద్ధార్థ కాలేజ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ రావు, జాయింట్ సెక్రెటరీ లలిత్ ప్రసాద్, శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ తరపున మొట్టమొదటి సారిగా లైవ్ గేమ్స్ డిజిటల్ బోర్డ్సని శాప్ చైర్మన్ ప్రారంభించారు. ఈ పోటీల్లో 6 దేశాల క్రీడాకారులు, 15 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపుగా 250 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ.. చదరంగం కేవలం నైపుణ్యాభివద్ధి కింద కాకుండా మనోవికాసాన్ని, మేధా సంపత్తిని పెంపొందించుకునే క్రీడగా చూడాలని తెలిపారు.



గన్నవరం-దావాజీగూడెం రోడ్డులో ఆక్రమణలు

జాతీయ రహదారిపై ఫుట్‌పాత్ ఆక్రమించిన దృశ్యం

అడుగడుగునా ఆక్రమణలు

అడుగడుగునా ఆక్రమణలు... రోడ్డు మార్జిన్లు...డ్రెయినేజీలు... ఫుట్ పాత్ లు ఇలా దేన్నీ వదలటం లేదు. కొంతమంది పలుకుబడిన కలిగిన వ్యక్తుల అండదండలతో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. అడ్డగోలుగా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. రోడ్డు మార్జిన్లను ఆక్రమించి అద్దెలకు ఇచ్చుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తూ కాలం వెళ్లదీస్తున్నారు.

- చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-గన్నవరం : మండల కేంద్రమైన గన్నవరం ప్రస్తుతం ఆక్రమణలకు అడ్డాగా మారింది. దావాజీ గూడెం రోడ్డు, ఆగిరిపల్లి రోడ్డు, బుద్ధవరం రోడ్డు , సెయింట్ జాన్స్ రోడ్డు, కొత్తపేట నుంచి బస్టాండ్ వరకు జాతీయ రహదారి వెంబడి మార్జిన్లను సమీప దుకాణదారులు ఆక్రమించేస్తున్నారు. ఆక్రమించిన స్థలంలో చిన్న చిన్న దుకాణాలు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారులకు అద్దెలకు ఇచ్చి జేబులు నింపుకుంటున్నారు. రోడ్డు మార్జిన్లు ఆక్రమణలకు గురవుతుండటంతో ఈ మార్గంలో ప్రయాణం అంటేనే వాహనదారులు భయాందోళనలు చెందుతున్నారు. రోడ్డు మార్జిన్లలో లారీల అనధికార పార్కింగ్ చేసి ఎగుమతులు, దిగుమతులు చేస్తుండటమే ఇందుకు ప్రధాన కారణం. అనధికార పార్కింగ్లు, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై పోలీసు శాఖ స్పందించటం లేదంటూ పలువురు విమర్శిస్తు న్నారు.

పూడికలకు నోచుకోని వైనం : పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటోంది. శిథిలమైన డ్రెయినేజీ వ్యవస్థ కారణంగా మురుగు పారుదల కాక ప్రజలు దోమలతో సహవాసం చేస్తూ నరకం చూస్తున్నారు. ఇది చాలదన్నట్లు కొందరు వ్యాపారులు డ్రెయిన్లను శాశ్వతంగా ఆక్రమించేస్తూ శ్లాబులు నిర్మిస్తున్నారు. దీంతో పూడికతీత పనులు సాగే ఆస్కారం లేకుండా పోతుంది. డ్రెయిన్లు ఆక్రమణకు గురవుతున్నా పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారనే విమర్శ ఉంది. దానికి కారణం రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు వారిని నియంత్రిస్తున్నట్లుగా చెబుతున్నారు.

ఆక్రమణకు అడ్డు లేదు : డ్రెయినేజీ వెంబడి దుకాణదారులు ఆయా డ్రెయిన్లు మీద శ్లాబులు నిర్మించి దుకాణాలను విస్తరిస్తున్నారు. ఈ తంతు పట్టణంలోని నలుమూలల సాగుతోంది. దావాజీగూడెం రోడ్డులో పామర్తి నగర్ వరకు కొందరు రోడ్డు మార్జిన్ను ఆక్రమించుకుని దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. పెద్దల అండదండలతో ఆక్ర మణలు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు ఏ ఒక్కరూ ఆక్రమణలపై నోరుమెదపటం లేదు. అడ్డ గోలుగా ఆక్రమణలు సాగిపోతున్నా పట్టించుకోవ టం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆక్రమణల మాట వాస్తవమే : ఇఒ

పట్టణంలోని రహదారులు వెంబడ ఆక్రమణలు చేసి వ్యాపారాలు చేస్తున్న మాట వాస్తవమే అని పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు చెప్పారు. డ్రైన్లు రోడ్ల వెంబడి ఆక్రమణలు తీసివేయాలని అనేకసార్లు చెప్పిన పట్టించుకోని పరిస్థితి ఉంది. కొంతమంది షాపుల యజమానులు ముందు స్థలాన్ని ఆక్రమించి తోపుడుబండ్లకు వ్యాపారాలకు అద్దెలకు ఇస్తున్నారు. పంచాయతీకి రూపాయి ఆదాయం కూడా కట్టడం లేదు. అదేమని ప్రశ్నిస్తే పెద్దవాళ్లు మా వెనక ఉన్నారని చెబుతున్నారు. ఏదేమైనా ఆగిరిపల్లి రోడ్డులో జరిగినట్టుగా మిగిలిన రోడ్లలో కూడా ఆక్రమణలు తొలగించి అభివద్ధి చేయాల్సిన అవసరం ఉంది. దీనికి ప్రభుత్వం కొనుక్కోవాలి. ఎందుకంటే భారీగా నిధులు అవసరం. ముఖ్యంగా అనధికారంగా చేస్తున్న అక్రమ నిర్మాణాలపై సిఆర్డిఏ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నాం.

యోగా శిక్షణ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలో పార్ట్ టైం మహిళ యోగా శిక్షకురాలి నియామకంకు ఆయుష్ వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఎం భాగ్యలక్ష్మి నోటిఫికేషన్ గురువారం ప్రకటించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి యోగా మహిళ శిక్షకురాలికి ఎమ్మెస్సీ (యోగా), పీజీ డిప్లమో (యోగా), డిప్లమో (యోగా) లలో ఏదో ఒకటి, విద్యార్హత లేకుండా యోగాలో అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎక్కువ విద్యార్హతతో కూడిన అభ్యర్థులు లేని పక్షంలో మాత్రమే తర్వాత విద్యార్హత గల అభ్యర్థులను మాత్రమేఎంపిక చేయబడతారని అన్నారు. అర్హత ఆసక్తిగల అభ్యర్థులు వారి సర్టిఫికెట్లతో కాజ డిస్పెన్సరీలో ఈనెల 26 తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించే వాక్. ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : విద్యార్థులకు అవగాహన కల్పించే విధానంలో భాగంగా దీన్ దయాళ్ స్పర్శ్ యోజనా 2025 పిలాటలీ స్కాలర్ షిప్ పథకాన్ని అమలు చేయనున్నట్లు మచిలీపట్నం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ బి శ్రీనివాసరావు తెలిపారు.ఈ పథకం ద్వారా విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు అర్హులని పేర్కొ న్నారు. అలాగే 2024-25 విద్యా సంవత్సరంలో 60 శాతం మార్కులు సాధించి ఉండాలని, మార్కుల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 5 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు.ఆరో తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు, ప్రతి తరగతి నుండి 10 మంది విద్యార్థులను ఆంధ్ర ప్రదేశ్ పోస్టల్ సర్కిల్ ఎంపిక చేసి వారికి పిలాటలీ స్కాలర్షిప్ అందిస్తామని స్పష్టం చేశారు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ. 500 చొప్పున సంవత్సరానికి రూ.6 వేలు దీన్ దయాళ్ స్పర్స్ యోజనా పిలాటలీ స్కాలర్ షిప్లు అందిస్తామని పేర్కొన్నారు. వివరాలకు దగ్గరలో గల పోస్ట్ ఆఫీస్ ను సంప్రదించాలన్నారు.

కలంకారీపై విద్యార్థుల ఆసక్తి

- పెడనలో విజయవాడ విద్యార్థుల పర్యటన
- ఎంఎస్ఆర్ యాజమాన్యం ప్రోత్సాహం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : విద్యార్థులకు చిన్ననాటి నుండే భారతీయ సంస్కృతి, కళలు, దేశీయ నైపుణ్యంపై అవగాహన కల్పించడం, వాటిని ప్రోత్సహించడం అవసరమని, అవి భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఎంతో ఉందని మద్ది సుబ్బారావు ఇంగ్లీష్ మీడియం హైస్కూలు కరస్పాండెంట్ జి.రామారావు అన్నారు. విద్యార్థులకు దేశీయ వస్త్ర తయారీ నైపుణ్యంపై అవగాహన కల్పించడం కోసం మేకిన్ ఇండియా, నయాభారత్ కార్యక్రమాల్లో భాగంగా దేశీయ వృత్తి నైపుణ్యాన్ని, ఉత్పత్తులను పరిశీలించేందుకు మద్ది సుబ్బారావు ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులకు పాఠశాల పాలకవర్గ కమిటీ ఆధ్వర్యాన క్షేత్రస్థాయి పర్యటన ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యా యులు పి.శ్యామల నేతృత్వంలో గురువారం పెడనలోని కళంకారీ వస్త్ర తయారీ కుటీర పరిశ్రమలను పరిశీలించారు. దుస్తుల తయారీ, అద్దకం, వృత్తి నైపుణం వంటి అంశాలను చూశారు. తొలుత కళంకారీలో ఉన్న రకాలు, వాటి అచ్చులను పరిశీలించారు. దుస్తులపై వాటిని ఎలా అద్దుతారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటీర పరిశ్రమలోకి వెళ్లి నూలు వడికే యంత్రాలను చూశారు. దారాలతో చీర తయారీని నేరుగా చూసిన విద్యార్థినీ విద్యార్థులు ఆనందోత్సాహాలకు గురయ్యారు. అక్కడ నుండి చీరపట్టీని చూశారు. చీర తయారీలో ఉండే అనేక పద్ధతులను క్షేత్రస్థాయిలో నేరుగా చూసి తెలుసు కున్నారు. వస్త్ర తయారీ, రంగుల అద్దకం, కళంకారీ దుస్తుల తయారీ, ఆ సమయంలో కార్మికుల పనిలో మెళకువలు ఎలా ఉన్నాయనే అంశాలను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. అప్పటి వరకూ పుస్తకాల్లో చదివిన విద్యార్థులు నేరుగా వాటిని చూసి ఆశ్చర్యపోయారు. పలువురు విద్యార్థినులు వారికి వచ్చిన అనుమానాలను వస్త్ర పరిశ్రమ యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యజమానులు, కార్మికులు పిల్లల అనుమానాలను నివృత్తి చేశారు. తాము ఎప్పుడూ చూడని చీర అల్లకాన్ని చూశామని, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పి.శ్యామల మాట్లాడుతూ దేశీయ నైపుణ్యాన్ని విద్యార్థులను నేరుగా చూపించడం ద్వారా వారిలో ఆసక్తి పెరుగుతుందని, మన దేశంలో ఉన్న వేర్వేరు అంశాలపై అవగాహన కలుగుతుందని అన్నారు. పాఠశాల పాలకవర్గం ప్రోద్బలంతో విద్యార్థులతో ఈ పర్యటన ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ పర్యటనకు సహకరించిన కళంకారీ పరిశ్రమ యాజమానులను శ్యామల అభినందించడంతోపాటు గౌరవంగా సత్కరించారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రభుత్వానికి పాలకులకు మంచి సూచనలు అందించడం ద్వారా రాష్ట్ర పురోభివృద్ధిలో ఉద్యోగస్తులు కీలకపాత్ర పోషిస్తారని ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ ప్రవీణ్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఉయ్యూరు మండల పరిషత్ పరిధిలో నలుగురికి విశిష్ట సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు తీసుకున్న అధికారులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండ ప్రవీణ్ ప్రసంగిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు, అభివద్ధి పదంలో నడిపినందుకు ఎంపీడీవో జి ఎస్ శేషగిరిరావు, డిప్యూటీ ఎంపీడీవో ఏ ఎస్ ఆర్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ పి ఆర్ రాఘవరావు, పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి కపా కుమార్‌లు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి చీలి కల్పన, మండల టిడిపి అధ్యక్షుడు చిన ఓగిరాల గ్రామం చెందిన వెనిగండ్ల వెంకట కుటుంబరావు,ఎంఈఓ సుధారాణి పాల్గొన్నారు.

అవార్డుగ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

కిల్కారి కాల్ సేవలు ప్రయోజనకరం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కిల్కారి కాల్ సేవలు గర్భిణీలు , బాలింతలకు ప్రయోజనకరం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ఠ తెలిపారు. మాతా శిశు సంరక్షణ సేవలు బలోపేతం చేయడానికి తీసుకోవలసిన జాగ్రత్తలుపై గర్భిణీ, బాలింతలకు అవగాహన కొరకు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం ద్వారా అమలు చేస్తున్న కిల్కారి ప్రోగ్రాంపై అవగాహన కల్పిస్తూ ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాంను గర్భిణీ, బాలింతల కొరకు ప్రవేశం పెట్టిందన్నారు. ఈ కిల్కారి కాల్ ద్వారా తల్లీ, బిడ్డల యొక్క ఆరోగ్య సమాచారం అందిస్తారన్నారు. ఈ కిల్కారి కాల్స్ గర్భిణీ 4 వ నెల మొదలుకొని బిడ్డకు ఒక సంవత్సరం వచ్చే వరుకు ఈ కాల్స్ వస్తాయన్నారు. ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వారానికి ఒక సారి గర్భిణీ, బాలింతల మొబైల్స్ కి వస్తాయన్నారు . కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 911600103660 ఈ కాల్ నెంబర్ ని గర్భిణీలు, బాలింతలు వాళ్ళ మొబైల్‌లో సేవ్ చేసు కున్నట్లయితే కాల్ వచ్చినపుడు ఎత్తి పూర్తిగా సమాచారాన్ని వినగలుగుతారన్నారు. ఒక వేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కి చేసి వినవచ్చన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు.. గురువుల బోధనను క్రమశిక్షణతో దీక్షా దక్షతలతో నేర్చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని వక్తలు ఉద్ఘాటించారు. అమరావతి బాలోత్సవం హైస్కూళ్ళలో నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు గురువారం రూరల్ మండలం నున్న గ్రామంలోని రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్లో బహుమతి ప్రదానం జరిగింది. స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, బాలోత్సవం సాంస్కతిక విభాగం ఆర్గనైజర్ జి.వి.రంగారెడ్డి విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్న మనం దేశానికి.. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలని సూచించారు. బాలల నైపుణ్యాలను వెలికి తీయటానికి పలు విధాలుగా ప్రయత్నిస్తున్న బాలోత్సవం కార్యక్రమాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ఇంకా ప్రసాద్, హారిక, ప్రత్యూష, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర బస్సుల్లో ఉచితం అమలుకు ఆందోళనలు

ప్రజాశక్తి -తిరువూరు, జగ్గయ్యపేట

అంతర్ రాష్ట్ర బస్ సర్వీసులలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), సిపిఎం ఆధ్వర్యంలో తిరువూరు ఫ్యాక్టరీ సెంటర్‌లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘం నేతలు, సభ్యులు మహిళా ప్రయాణికులతో కలిసి ఆందోళన చేశారు. కూటమి ప్రభుత్వం ఈ నెల 15న ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం అంతర్రాష్ట్ర బస్ సర్వీసులలో లేదనే నిబంధన విధించడం వలన మహిళలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు మేకల నాగేంద్రప్రసాద్ తెలిపారు. వెంటనే నిబంధనలను సవరించి అంతర్రాష్ట్ర బస్ సర్వీసులలో కూడా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించాలని

జగ్గయ్యపేటలో ధర్నా చేస్తున్న నేతలు

డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్.కుమారి, పి.తులసీరాణి, ఎం రవికుమారి, ఎం.నాగమ ణి, డి.శివనాగేంద్రమ్మ సిపిఎం నాయకులు పి.శ్రీనివాసరావు, గుళ్లపల్లి వెంకటరత్నం, ఎస్వీ. భద్రం, ఎం .ఆనందరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అంతర్రాష్ట్ర బస్సులకు సైతం అమలు చేసి రాష్ట్ర సరిహద్దు ప్రాంత మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో గురువారం తెలంగాణ రాష్ట్రం కోదాడ వెళ్లే జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోను సిపిఎం ఆధ్వర్యంలో అడ్డుకొని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ధర్నాలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, పుట్టం పుల్లారావు, కోటా రవికుమార్, షేక్ గౌస్ మియా, ముల్లంగి కరుణ, పుట్టం హనుమంతరావు, షేక్ ఖదే మియా తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళ మృతి

ప్రజాశక్తి-వత్సవాయి

పాముకాటుతో మహిళ మృతి చెందిన సంఘటన పెనుగంచిప్రోలు మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన వేమవరపు రూతమ్మ (44) గుమ్మడిదుర్రు గ్రామ సమీపంలోని పొలంలో వరి నాట్లు వేస్తుండగా పాము కాటు వేసింది. తోటి కూలీలు గమనించి నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-మైలవరం

మైలవరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్పనగర్, సిద్ధిపేట, బస్టాండ్ ఏరియా, రామకృష్ణ కాలనీ, బంద్యుర్, ఎస్‌విఎస్.నగర్, పొందుగల రోడ్డు, ఎంపిడిఒ ఆఫీస్ రోడ్డు, మార్కెట్, శివాలయం వీధి, నూజివీడు రోడ్డు, విజయవాడ రోడ్డు, యాదవుల బజార్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

వరద పునరావాస కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం కృష్ణానది వరద బాధితుల పునరావాస కేంద్రాలను జిల్లా సబ్ కలెక్టర్ చైతన్య గురువారం పరిశీలించారు. స్థానిక అధికారులతో మాట్లాడి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద ఉన్న వరద ఉధతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, వైద్య సదుపాయం, మరుగుదొడ్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మోస్మి పాల్గొన్నారు.

సరిహద్దు గ్రామాల్లో ఉచిత బస్సు అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

స్త్రీ శక్తి పథకం జగ్గయ్యపేట నియోజక వర్గ పరిధిలోని రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల మహిళలకు వర్తింప జేయాలని, జగ్గయ్యపేట హైవే బస్టాండ్‌ను వెంటనే ప్రయాణికులకు వినియో గంలోకి తీసుకొని రావాలని గురువారం విజయవాడలో పండిత్ నెహ్రూ బస్టాండ్‌లో ఆర్‌టిసి ఆర్.ఎంఎవై దానంకు జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపి సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పద్మరాజ్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

'గుడిమెట్ల'ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ

గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయండి ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. చందర్లపాడు మండలంలోని గుడిమెట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ అభ్యర్థనపై మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి : కమిషనర్

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ పురపాలక సంఘ పరిధిలోని అనధికార లేఅవుట్ల నందు ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు, అభివద్ధి దారులు లేఔట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని నందిగామ మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు పేర్కొన్నారు. గురువారం కమిషనర్ లోవరాజు విలేకరులతో మాట్లాడుతూ లేఔట్ల క్రమబద్ధీకరణ పథకం ద్వారా ప్రభుత్వం మరొక అవకాశం ప్రకటించిందని, ఈ నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో గల అనధికార లేఔట్లకు, ప్లాట్లకు శాశ్వత చట్టబద్ధ గుర్తింపు లభిస్తుందన్నారు. అర్హత కలిగిన ప్లాట్ల యజమానులు తక్షణమే ఆన్లైన్ ద్వారా కానీ, స్వయంగా కానీ, లేదా మున్సిపల్ కార్యాలయం ద్వారా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో రెడ్డిగూడెం టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం పిఎసిఎస్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, తల్లికి వందనం నిధులు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం తిరువూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ముందుగా బోసు బొమ్మ సెంటర్‌లో ఆందోళన చేశారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అరకొరగానే రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం సరికాదన్నారు. విద్యాసం వత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ సంక్షేమ హాస్టల్లో మెస్ కాస్మొటిక్ చార్జీలు పెంచలేదని తెలిపారు. జిఒ 77ను రద్దు చేసి పెండింగ్‌లో ఉన్న పూర్తి ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి, పవన్, మోహన్, పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై 25న చలో కలెక్టరేట్ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- నందిగామ

పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25న చేపట్టే చలో కలెక్టరేట్ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోపినాయక్ తెలిపారు. నందిగామ కెవిఆర్ కళాశాలలో చలో కలెక్టరేట్ పోస్టర్‌లను ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపినాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవెన నిధులు రూ.6,400 కోట్లు పెండింగ్‌లో ఉంచిందని, దీని వలన చదువులు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్లు కోసం పడరాని పాట్లు పడుతున్నారన్నారు. నూతన ప్రభుత్వం బకాయిల విడుదల విషయంలో జాప్యం చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కిషోర్, మహేష్, మురళి, మనోజ్ కుమార్, నరసింహ, రాంబాబు, పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్ సమస్య పరిష్కారానికి కృషి : జనార్ధన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దళితులకు కేటాయించిన విషయంపై ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తానని తెలుగుదేశం పొలిట్ బ్యూరో అధికార ప్రతినిధి తొండపు జనార్ధన్ అన్నారు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి ప్రభుత్వం ఎస్‌సి మహిళకు కేటాయించిందని, ఆ పదవిని తనకు కేటాయించాలని అన్నెపాక త్రివేణి టిడిపి రాష్ట్ర కార్యాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో అధికార ప్రతినిధి తొండపు జనార్ధన్ (మాజీ ఎమ్మెల్సీ)ని కలిసి వినతి పత్రం అందజేశారు. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ నామినేటెడ్ పదవికి తనకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ఈ సందర్భంలో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని)ను కూడా కలిసినట్లు తెలిపారు. దీనికి

స్పందించిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో అధికార ప్రతినిధి తొండపు జనార్దన్.. ఆమెతో మాట్లాడుతూ దళితులకు ఎక్కడా కూడా అన్యాయం జరగనివ్వమని, జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ విషయంలో వచ్చిన చిన్న చిన్న వివాదాలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గణేష్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు పాటించండి : ఎస్ఐ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిల్లకల్లు, జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు తగు జాగ్రత్తలు పాటించాలని జగ్గయ్యపేట ఎస్ఐలు సూర్య శ్రీనివాస్, రాజు తెలిపారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, పబ్లిక్ ప్రదేశాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత మున్సిపాలిటీ, పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎటువంటి ఆటంకాలు కలగకూడదని తెలిపారు.



ఉంగుటూరు మండలం పొట్టిపాడులో...

పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామంలో...

పిఎసిఎస్ త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కోడూరు : బడేవారిపాలెం పీఏసీఎస్ ఉన్నత స్థానానికి చేరాలని అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్రామ్ అన్నారు. బుధవారం సాయంత్రం కోడూరు మండలం బడేవారిపాలెం పీఏసీఎస్ కార్యాలయంలో నూతన త్రిసభ్య కమిటీ ప్రతినిధుల ప్రమాణ స్వీకార వేడుక ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండలి వెంకట్రామ్, అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడారు. ఈ సందర్భంగా కర్షక మిత్ర, రైతు నేస్తం పథకాల ద్వారా రూ.95 లక్షలు రుణాల చెక్కును రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు రైతులు, వివిధ పిఏసిఎస్ ల అధ్యక్షులు, సీఈవోలు పాల్గొన్నారు.

పొట్టిపాడు పిఎసిఎస్ అధ్యక్షులుగా పొట్లూరి జోషి

ప్రజాశక్తి-ఉంగుటూరు : రైతులకు అందుబాటులో ఉండి పిఏసిఎస్ అబివృద్ధి చేస్తానని పొట్టిపాడు పిఏసిఎస్ నూతన అధ్యక్షులు అట్లూరి జోషి మధు (నాని) అన్నారు. మండలం లోని పొట్టిపాడు పిఏసిఎస్ నూతన అధ్యక్షులు గా పొట్లూరి జోషి మధు (నాని), పర్సన్ లు గా నిమ్మకూరి మాణిక్యాలరావు, చొప్పర శ్రీరామ తలసీ లకు టిడిపి గన్నవరం నియోజకవర్గ నాయకులు కాసర్నేమి రాజా నియామక పత్రాలను అందించారు. అనంతరం పిఏసిఎస్ సిఇఒ షేక్ ఖాలీషా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నూతన అధ్యక్షులు నాని మాట్లాడుతూ ప్రతి నిత్యం రైతులకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విదంగా కృషి చేస్తామని అన్నారు. మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు కొలుసు రవీంద్ర, కొడేటి చంద్రశేఖర్, పార్టీ నాయకులు పోతినేని రామకష్ణ, కెడిసిసి బ్యాంకు తేలప్రోలు మేనేజర్ ఎం వి ప్రశాంత్, ఎఎంసి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ కత్తుల జ్యోతి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ కొండేటి ఏడుకొండలరావు పాల్గొన్నారు.

మోపిదేవి పిఎసిఎస్ చైర్మన్ గా పరుచూరి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా పరుచూరి శ్రీనివాసరావు పూర్తి బాధ్యతలు స్వీకరించారు. గురువారం సొసైటీ కార్యాలయంలో చైర్మన్ గా పరుచూరి శ్రీనివాసరావు, త్రీ సభ్య కమిటీ సభ్యులుగా కారుమూరి ప్రసాద్, కొలుసు శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు.

గండిగుంట పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : గండిగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ గురువారం ప్ర మాణ స్వీకారం చేసింది. చైర్మన్ గా దండమూడి వెంకటనాగేశ్వరరావు, డైరెక్టర్లుగా మరీ దు వెంకటేశ్వరరావు, శీలం లీలావతి చేత పీఏసీఎస్ ఇంచార్జ్ సెక్రటరీ వి.స్వర్ణలత ప్ర మాణ స్వీకారం చేయించారు. ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల వెంకట కుటుంబరావు, సర్పంచ్ల సంఘం ఉమ్మడి కష్ణా జిల్లా అధ్యక్షుడు గోలి వసంతకుమార్, ఉయ్యూరు నీటి సంఘం అధ్యక్షుడు నాదెళ్ల యుగందర్ ప్రసాద్ పాల్గొన్నారు.

వెంట్రప్రగడ పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుడిగా సుబ్బయ్య చౌదరి

ప్రజాశక్తి - పెదపారుపూడి(గుడివాడ) : పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడ పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షుడిగా ఎన్నికైన కూచిపూడి సుబ్బయ్య చౌదరితో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, కాగిత లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట వెంబడి ముంపు నివారణా చర్యలు

ప్రజాశక్తి-మోపిదేవి : కృష్ణానదికి భారీ వరద నేపథ్యంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు సాగునీటి సంఘ అధ్యక్షులు చర్యలు చేపట్టారు. మోపిదేవి మండలం ఉత్తర చిరువోలులంక, అయోధ్య మధ్య కృష్ణానది కరకట్ట వెంబడి ఉన్న ఔట్ ఫాల్ స్లూయిజుల వద్ద నుంచి వరద నీరు పొలాల్లోకి ఎగదట్టకుండా ఇసుక బస్తాలు వేయించారు. సాగునీటి సంఘ అధ్యక్షుడు భోగిరెడ్డి సాంబశివరావు, సభ్యులు బడే రామాంజనేయులు, ఆర్.సీ ఏఈఈ హరీష్, లస్కర్ వెంకన్న పర్యవేక్షించారు.

24న ఎంబివికెలో జాతీయస్థాయి ఆరోగ్య సదస్సు

విజయవాడ : ప్రజా ఆరోగ్య వేదిక (జన స్వాస్థ్య అభియాన్) ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ రాఘవయ్యపార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో 'వైద్య రంగం ప్రైవేటీకరణ - ప్రభావాలు - పరిష్కారాలు" అన్న అంశంపై జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు జరుగుతుందని వేదిక ఎన్టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ్ ప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. "పెరుగుతున్న కేన్సర్ వ్యాధులు - నివారణ, జాగ్రత్తలు', ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల పరిరక్షణ ఆవశ్యకత' అన్న అంశాలు ఈ జాతీయ స్థాయి సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలిపారు. ప్రముఖ వైద్యులు, హెల్త్ కేర్ సిస్టమ్ బలోపేతానికి కృషి చేసిన డాక్టర్ జి.వి.ఎస్.మూర్తి, ప్రముఖ కేన్సర్ వ్యాధి నిపుణులు, నిమ్స్, టాటా మెమోరియల్ హాస్పిటల్ డైరెక్టర్గా పనిచేసిన డాక్టర్ డి.రఘునాధరావు, ప్రముఖ గైనకాలజిక్ ఆంకాలజిస్ట్ డాక్టర్ డి.లీల ప్రధాన వక్తలుగా హాజరవుతారని తెలిపారు. ఈసందర్భంగా కేన్సర్ వ్యాధి - నివారణ - జాగ్రత్తలపై బుక్లెట్ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు అందరూ ఆహ్వానితులేనని విజయ్ ప్రకాష్ తెలిపారు.

ఉర్దూలో రజియాకు పిహెచ్డి ప్రదానం

విజయవాడ : అరండల్పేటలోని ఎపిజె అబ్దుల్ కలాం మునిసిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సోషల్) రజియా సుల్తానా పిహెచ్డి సాధించారు. 'లఘు కథలు - విమర్శ' అన్న అంశంపై ఆమె పరిశోధనా గ్రంథాన్ని సమర్పించారు. ఈనెల 19న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ చేతుల మీదుగా ఆమె పిహెచ్డి పట్టాను అందుకున్నారు. అదే యూనివర్సిటి ఉర్దు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎ.మూయిూద్ జావీద్ గైడ్గా వ్యవహరించారు. ముస్లిమ్లలో మహిళలు విద్యకు దూరంగా ఉంటారని, వంటింటి కుందేలు వంటి విమర్శలను అధిగమించి ముస్లిం మహిళలకు, విద్యార్థినులకు స్ఫూర్తి నింపాలనే ముఖ్యఉద్దేశంతో రజియా డిస్టెన్స్లో డిగ్రీ, పిహెచ్డి పూర్తి చేశారు. విజయవాడలోని పలు మున్సిపల్ ఉర్దు ఎలిమెంటరీ పాఠశాలల్లో ఎస్జిటిగా పనిచేస్తూ ఈ ఏడాది జూన్లో ఎస్ఎ సోషల్గా ప్రమోషన్ పొందారు. 25 ఏళ్ల సర్వీసు ఉన్న రజియా భర్త పి.జాకీర్ హుస్సేన్ కూడా ఉర్దూ పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తూ రూట ఎన్టిఆర్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్నారు. పిహెచ్డి సాధించిన రజియాను రూట రాష్ట్ర మాజీ అధ్యక్షులు లయన్ ఎం.ఎస్.ఇమాం బాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూస్తాక్ హుసేన్, అదనపు కార్యదర్శి ముహమ్మద్ హుసేన్, రూట ఎన్టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.ఎ.రుసేది, ఎస్కె.ఇక్బాల్ పాషా, సంయుక్త కార్యదర్శి ముహమ్మద్ రఫీ, పలువురు ఉర్దూ టీచర్లు అభినందించారు.

పిహెచ్డి అందుకుంటున్న రజియా సుల్తానా

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఎంఇఒ పద్మ రాణి అన్నారు. గురువారం మండలంలోని అయినపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఏడుకొండలు, నాగేశ్వరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆరాధనా ఉత్సవాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఈడేపల్లి ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న ఆదిభట్ల నారాయణ దాసు ఆరాధన ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. మూడవరోజు కార్యక్రమాలు ప్రముఖ గాయకులు రేకపల్లి శ్రీనివాస్ భక్తి సంగీతంతో ప్రారంభమయ్యాయి. అనంతరం జరిగిన ముగింపు సభకు బాలాజీ అధ్యక్షత వహించగ ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు ఉడత్తు కిషోర్... ఆదిభట్ల నారాయణ దాసు జీవితం గూర్చి వారి కళాశాల గూర్చి సభ్యులకు తెలియజేశారు. ప్రముఖ సామాజిక కార్యకర్త వడ్లమూడి చిన్నా, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పైడిపాటి రామదేవ్, అప్పినేడి పోతురాజు, గంజాల కొండయ్య, అనుముకొండ వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

జీవన ఎరువులు-ప్రాముఖ్యతపై శిక్షణ

ప్రజాశక్తి - గుడివాడ : వరిలో సమగ్ర పంట యాజమాన్యం పద్ధతులు, జీవన ఎరువులు వాటి ప్రాముఖ్యతపై గురువారం స్థానిక వ్యవస్యాయ శాఖ కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వనరుల కేంద్రం కో-ఆర్డినేటర్ జ్యోతిరమణి పాల్గొని శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ డివిజన్ పరిధిలో ఉన్న 3 మండలాలలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకులకు వరిలో సమగ్ర పంట యాజమాన్య పద్ధతుల (పోషక యాజమాన్యం, కలుపు యాజమాన్యం, నీటి యాజమాన్య, యాంత్రీకరణ)పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు, సుధారాణి, గుడివాడ ఎడిఏ కవిత, గుడివాడ, నందివాడ, పెదపారుపూడి మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఎడ్ల లంక గ్రామాన్ని కాపాడాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా నది వరదల కారణంగా కొన్నేళ్లుగా కోతకు గురవుతూ ప్రస్తుతం గ్రామం కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకున్న మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామాన్ని కాపాడాలని టిడిపి నేత బొబ్బా గోవర్ధన్ రాష్ట్ర హెూమ్ విపత్తు నివారణ నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం అమరావతిలో మంత్రి అనితను కలిసిన గోవర్ధన్ గడచిన వారంలో మూడు పర్యాయాలు తెలుగుదేశం బందం గ్రామంలో పర్యటించి అక్కడ పరిస్థితులను వీడియో ఫోటోల రూపంలో సేకరించి గ్రామం ఎదుర్కొంటున్న తీవ్రమైన నది కోత సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చేసినట్లు తెలిపారు గత ఏడేళ్ల నుండి తరచూ వచ్చిన వరదల కారణంగా పదుల సంఖ్యలో ఇ ళ్లు నదిలో కలిసిపోయాయని ఇక్కడ ప్రజల జీవనానికి ఎంతగానో ఉపకరించే వందలాది ఎకరాల భూమి నది కోతకు గురైందని వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు గోవర్ధన్ చెప్పారు

వినతిపత్రం అందిస్తున్న బొబ్బా గోవర్ధన్

అవనిగడ్డలో వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాల వేస్తున్న కూటమి నాయకులు

మండలి వెంకట కృష్ణారావు పేరు పెట్టడంపై హర్షం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర అధికార భాషా సంఘానికి మండలి వెంకటకృష్ణారావు పేరు మంత్రివర్గం నిర్ణయించడం పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం బుద్ధ ప్రసాద్ మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, పీసీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డి డి సి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** మాజీ మంత్రి మండలి వెంకటకస్ష్ణారావు పేరును అధికార భాషా సంఘానికి పెడుతున్నట్లు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదముద్ర వేయడంపై కోడూరు మండల జనసేన పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం కోడూరు ప్రధాన సెంటర్లో గల మండలి వెంకటకష్ణ రావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, కోడూరు జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని ప్రైవేట్ బస్సుడ్రైవర్ల వినతి

ప్రజాశక్తిలి-అవనిగడ్డ : స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళ ప్రయాణికుల సంఖ్య పెరగడంతో ప్రైవేటు బస్సులు నడిపే డ్రైవర్ల పని భారం కూడా పెరిగినందున తమ వేతనాలు పెంచాలని దివిసీమ హైర్ బస్ యూనియన్ నాయకులు ఆర్టీసీ డిపో సిఐ శ్రీ లక్ష్మి సూపర్డెంట్ శ్రీధర్ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు జీవనం కష్టతరమవుతోందని, తమ వేతనాలు పెంచాలని లేనిపక్షంలో సెప్టెంబర్ ఒకటి నుండి విధులకు హాజరు కాబోమంటూ వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గౌరవ అధ్యక్షులు ఎండి కరిముల్లా, కార్యదర్శి ఎం మహేష్, పి కోటేశ్వరరావు, వి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్కు ప్రశంసాపత్రం అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఇటీవల ముస్సోరిలో ఐఏఎస్ మిడ్ క్యారీర్ శిక్షణ పొందిన కృష్ణా జిల్లా కలక్టర్ డికె బాలాజీ ఉత్తమ ఐఏఎస్ అధికారిగా నిలిచారు. శిక్షణ అనంతరం ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆనంద్ బర్ధన్ నుండి అవార్డు ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందుకున్నారు. ఉత్తమ అధికారిగా ఎంపికైన కలక్టర్ను పలువురు అధికారులు అభినందించారు.

టయోటా కిర్లోస్కర్ నుండి స్ప్రింట్ ఎలెక్ట్రిక్ వెహికల్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ (టీకేఎం) గురువారం క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ స్ప్రింట్ ఎడిషన్‌ను విడుదల చేసిందని టయోటా వైస్ ప్రెసిడెంట్ వీరేందర్ తెలిపారు. నగరంలోని టయోటా షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అద్భుతమైన డ్యూయల్-టోన్ ఎక్స్‌టీరియర్, మ్యాట్ బ్లాక్ మెరుగుదలలు, ప్రత్యేకమైన స్పోర్ట్స్ కిట్‌లిని కలిగి ఉన్న ఈ కొత్త వేరియంట్ డైనమిక్ సౌందర్యాన్ని రిఫైన్డ్ పనితీరుతో మిళితం చేస్తుంది అన్నారు. రిఫ్రెష్ చేయబడిన స్పోర్టీ క్యారెక్టర్‌తో, ఆకర్షణీయమైన డ్యూయల్-టోన్ స్టైలింగ్, బోల్డ్ బ్లాక్ మ్యాట్ అల్లాయ్ వీల్స్ మరియు వాహనానికి చురుకైన వైఖరి, కమాండింగ్ రోడ్ ప్రెజెన్స్‌ను అందించే ప్రత్యేకమైన స్పోర్ట్స్ కిట్‌తో హైలైట్ చేయబడిందన్నారు. ఈ కొత్త వేరియం సుస్థిర మొబిలిటీకి టయోటా నిబద్ధతను బలోపేతం చేస్తుందని మేం విశ్వసిస్తున్నాం" అని అన్నారు.

ఫాస్టరింగ్ ఫ్యూచర్ ఎంటర్‌ప్రెన్యూర్‌పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

విజయవాడ వన్‌టౌన్లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో గురువారం ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. వరల్డ్ ఇంట్రెప్రెనేర్ డే సందర్భంగా ఈ సదస్సును ఫాస్టరింగ్ ఫ్యూచర్ ఇంట్రెప్రెనేర్స్ అనే అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంలో సిఐఐ ఎపి వైస్ చైర్మన్, ఏపెక్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సరేంద్ర కుమార్ సరసం విద్యార్థులకు వ్యాపారంలో ఆవిష్కరణాత్మక ఆలోచనల ప్రాముఖ్యత, మారుతున్న మార్కెట్ ధోరణులు, స్టార్ట్-అప్స్ ఎదుర్కొనే సవాళ్లు, నాయకత్వ నైపుణ్యాలు గురించి వివరిస్తూ అనేక ప్రత్యక్ష ఉదాహరణలు ఇచ్చారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు పరిశ్రమలో అనుసరించాల్సిన నైపుణ్యాలు, ఆవిష్కరణాత్మక ఆలోచనల ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.పతంజలి శాస్త్రి, ఐ క్యూఏసీ కన్వీనర్ డాక్టర్ ఏ. శ్రీనివాస్‌రావు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ వి.చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

సూర్యఘర్‌పై అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే బొండా

ప్రజాశక్తి-విజయవాడ

గవర్నర్‌పేటలోని ఐవి పాలస్‌లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై అవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ ప్రజలకు సూర్యఘర్ ద్వారా కలిగే ప్రయోజనాలను తెలపాలని, రూఫ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలకు సంబంధిత అధికారులు సహాయపడాలని కోరారు. సూర్య ఘర్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాయితీ లభిస్తుందని, బ్యాంకు రుణ సదుపాయం వంటి లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నగర కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ప్రజలకు పూర్తిస్థాయిలో తెలపాలని ఆదేశించారు. రీసోర్స్ పర్సన్లు, వార్డ్ వెల్ఫేర్ సెక్రెటరీలు, ప్లానింగ్ సెక్రటరీలు, సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకటనారాయణ, పాల్గొన్నారు.

క్రీడాకారుల ఆరోగ్యంలో దంత సంరక్షణ కీలకం

- క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

క్రీడాకారులకు ప్రభుత్వ పరంగా క్రీడా సౌకర్యాలతో పాటు ఆరోగ్య సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం శాప్ కార్యాలయం ఇండియన్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ డెంటిస్ట్రీ ఆధ్వర్యంలో క్రీడా దంత సురక్ష ఛాంపియన్స్ విన్నింగ్ స్మైల్స్ కార్యక్రమానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంత సంరక్షణ ను కాపాడుకోవల్సిన ఆవశ్యకత ముఖ్యంగా క్రీడాకారులపై ఉందని, అందుకే ప్రభుత్వ పరంగా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల సమగ్ర ఆరోగ్యానికి దంత సంరక్షణ కూడా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. డాక్టర్ శ్రీవల్లి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో క్రీడాకారులకు క్రీడల్లో నోటి ఆరోగ్య ప్రాముఖ్యత, విరిగిన పళ్ల అత్యవసర నిర్వహణ, క్రీడలకు ప్రత్యేకంగా ఉండే మౌత్‌గార్డ్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. అదనంగా, క్రీడాకారులకు ఓరల్ హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించగా, రాబోయే నెలల్లో బేసిక్ లైఫ్ సపోర్ట్ సర్టిఫికేషన్ శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ వీసీ మరియు ఎండీ గిరీషా, ఇండియన్ డెంటల్ అసోషియేషన్ కోస్టల్ ఆంధ్రా బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ శిల్పా రావు, సెక్రటరీ డాక్టర్ అజయ్ బెనర్జీ, డాక్టర్ అతుల్ సుర్వే, క్రీడాకారులు, కోచ్ లు తదితరలు పాల్గొన్నారు.

ఐద్వా గ్రామ కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి -విస్సన్నపేట

ఐద్వా ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ కమిటీలు గురువారం ఐద్వా విస్సన్నపేట మండల కార్యదర్శి కరెడ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలకు రక్షణ కరువైందని తెలిపారు. యువత మద్యం, గంజాయికి బానిసై మహిళలపై దాడులకు తెగబడుతున్నారన్నారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే మహిళలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం విస్సన్నపేట గ్రామంలో మూడు మహిళా కమిటీలు ఏర్పాటు చేశారు. అలాగే తాతకుంట్ల కొండపర్వ గ్రామాల్లో కూడా కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ రంగారాణి లక్ష్మి కళ్యాణి మహిళా సంఘం నేతలు పాల్గొన్నారు.

గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్త కలుపు మందు 'అషిటక'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ప్రముఖ వైవిధ్యభరితమైన వ్యవసాయ, వ్యాపార సంస్థల్లో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రేజ్ ఆగ్రోవెట్), మొక్కజొన్న పంటతో పాటుగా వచ్చే కలుపు మొక్కలను నివారించటం కోసం ప్రత్యేకంగా కొత్త కలుపు మందును విడుదల చేసినట్లు. సంస్థ బిజినెస్ సి ఈ వో.రాజవేలు ఎస్ .కె. తెలిపారు. నగరంలోని ఓ హొటల్ నందు నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపాన్ సహకారంతో అభివద్ధి చేయబడిన ఈ నూతన కలుపు మందును 'అషిటక' పేరిట మార్కెట్లోకి తీసుకువచ్చినమణి అన్నారు.. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు అయిన గడ్డి, వెడల్పాటి ఆకులు గల కలుపు మొక్కలను సమర్థవంతంగా నియంత్రించేందుకు తీసుకువచ్చిన ఒక వినూత్న పరిష్కారమని తెలిపారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ

వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, అడిషనల్ సీపీ కేజీవీ సరితతో కలిసి వినాయక ఉత్సవాలపై రెవెన్యూ, పోలీస్, కాలుష్య నియంత్రణ మండలి, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు అనుమతులు, పర్యావరణానికి అనుకూలంగా ఉత్సవాలు నిర్వహించుకునేలా ఉత్సవ కమిటీలకు అవగాహన కల్పించాలన్నారు. వినాయక విగ్రహాల తయారీలో రసాయన రంగుల వాడకం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతాయని.. వీటివల్ల జల వనరుల నాణ్యత తగ్గడంతోపాటు వక్ష, జంతు జీవనంపై ప్రభావం కలుగుతుందన్నారు. అందువల్ల మట్టి గణపతినే పూజించి.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. అని ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రదేశాల్లో ప్రజలకుగానీ ట్రాఫిక్‌కు కూడా ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మాత్రమే మండపాలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. హై డెసిబుల్ సౌండ్ సిస్టమ్స్ వాడకుండా.. అల్లర్లు, ఘర్షణలకు అవకాశం లేకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఊరేగింపు, నిమజ్జనం సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడాన్నారు. పంచాయతీ సెక్రటరీ మొదలు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ 13వ నగర మహాసభ దుర్గాపురంలోని ఎన్‌పిఆర్ శ్రామిక భవన్ (సిఐటియు కార్యాలయం)లో వల్లూరు జగదీశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికంగా సిఐటియు పతాకాన్ని గౌరవ అధ్యక్షులు పి కష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు దుర్గారావు మాట్లాడుతూ హొటల్ అండ్ బేకరీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలిన కోరారు. రోజుకు 8 గంటల పని విధానం, ఉద్యోగ భద్రత, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎంవి రమణ మాట్లాడుతూ రెస్టారెంట్లు, బార్‌లలో పని చేసే వారిని గుర్తించి ప్రభుత్వమే లిక్కర్ షాపుల్లో ఉద్యోగాలు (ప్రాధాన్యత) ఇవ్వాలని కోరారు.

19 మందితో నూతన కమిటీ..

హోటల్ అండ్ బేకరి వర్కర్స్ యూనియన్ 19 మందితో నూతన కమిటీ ఏర్పడింది. కమిటీ గౌరవ అధ్యక్షులుగా పి కష్ణమూర్తి, అధ్యక్షులుగా వల్లూరు జగదీశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఎంవి రమణ, కోశాధికారిగా ఎస్‌కె నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆఫీసు బేరర్స్‌గా జి కొండయ్య, ఎం సూర్యనారాయణ, ఎం లక్ష్మణ, పి.ఆంజనేయులతోపాటు మొత్తం 19 మందితో నూతన కమిటీ ఏర్పడింది. అధిక ధరల అరికట్టాలని, స్మార్ట్ మీటర్లు బిగించొద్దని, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు చేస్తూ చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, మహాసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని చెరువు బజారు రేణుక అమ్మవారి దేవాలయం, మిట్టగుడెం బాలికల హైస్కూల్లో గత పది రోజులు క్రితం జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కంటి సమస్య ఉన్నవారికి అమరావతి కంటి ఆసుపత్రి విజయవాడ వారిచే కంప్యూటర్‌పై కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఆపరేషన్లు చేశారు. ఈ సందర్భంగా గురువారం కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కళ్ళజోళ్లను కేడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, టీ డీ జనార్ధన్ చేతుల మీదుగా అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.